BHARATH SAMACHAR DIGITAL

30, డిసెంబర్ 2025, మంగళవారం భారత్ సమాచార్

ప్రజాసమస్యలకు కచ్చితమైన పరిష్కారం చూపాలి



భారత్ సమాచార్, నంద్యాల జిల్లా: జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతి అర్జీకి ఖచ్చితమైన పరిష్కార మార్గం చూపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ పీజీఆర్ఎస్ హాలులో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 151 మంది దరఖాస్తుదారుల నుండి నేరుగా అర్జీలు స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ, స్వీకరించిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి స్పష్టమైన పరిష్కార మార్గాలు చూపించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతనిచ్చిన ఈ కార్యక్రమంలో అధికారులు మరింత చొరవతో, నాణ్యతతో, వేగవంతంగా పని చేయాలి. ఓ-ఓపెన్, బియాండ్ SLAలో ఉన్న అర్జీలు, వీఐపీ గ్రీవెన్స్‌లను ప్రాధాన్యంగా పరిష్కరించాల్సిన ఆదేశాలు ఇచ్చారు. పెండింగ్ ఆడిట్ కేసులను నిర్ణీత కాలపరిమితిలో పూర్తి చేసి పరిష్కరించాలని కూడా జిల్లా కలెక్టర్ సూచించారు.

© 2025 Bharath Samachar